epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక — తెలుగు దినపత్రిక

సంపుటి : 18 | సంచిక : 260 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 29, మే 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక — తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

## 10 భారీ పారిశ్రామిక పార్కులు!

- రాష్ట్రంలో పీపీపీ విధానంలో అభివృద్ధికి తొలి ప్రతిపాదన
- ఏపీ ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కుల పాలసీ కింద ప్రయోజనాలు
- ఈఓఐ జారీ చేసిన ఏపీఐఐసీ



2లో

## హైకోర్టు సీజేగా జస్టిస్ ఎ.కె.సింగ్..

- త్రిపుర నుంచి బదిలీ
- ఆయన స్థానంలో జస్టిస్ ఎం.ఎస్. రామచంద్రరావు
- మద్రాస్ హైకోర్టుకు తెలంగాణ నుంచి జస్టిస్ టి.వినోద్‌కుమార్
- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు



**మే 28, సమయం న్యూస్, దిల్లీ:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ (ఎ.కె.సింగ్)ను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న ఆయనను తెలంగాణకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు తరువాయి 2లో

## అమరావతిని చూసి.. దేవేంద్రుడే అసూయ పడాలి

- మహానాడులో ఏఐ సాంకేతికతతో ఎన్టీఆర్ సందేశం

**మే 28, సమయం న్యూస్:** దేవేంద్రుడు అసూయపడేలా... మయుడు అబ్బురపడేలా ప్రజారాజధాని అమరావతి రూపుదిద్దుకోవాలని తెదేపా వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆకాంక్షిస్తూ ప్రసంగిస్తున్న వీడియో అభిమానులను అలరించింది. మహానాడు వేదికగా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవిదేశాల్లోని తెలుగువారికి, కార్యకర్తలకు, నాయకులకు ఎన్టీఆర్ సందేశం ఇస్తున్నట్లు ఏఐ సాంకేతికతతో రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. 5 నిమిషాల నిడివి గల వీడియోలో తెదేపా ఆరంభం, ప్రస్థానం, చంద్రబాబు

తరువాయి 2లో



## కలలు పెద్దవని కంగారొద్దు!



- సంకల్పం బలంగా ఉంటే చాలు
- చిన్నారులతో మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా
- 200 మంది అనాథ పిల్లలతో ఆనందాన్ని పంచుకున్న అందాలభామలు

**మే 28, సమయం న్యూస్, హైదరాబాద్ :** పెద్ద కలలు కనేందుకు భయపడవద్దని మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా చెప్పారు. ఎలాంటి పరిస్థితుల నుంచి వచ్చామనేది ముఖ్యం కాదని.. సంకల్పం బలంగా ఉండాలని తెలిపారు. చిన్న గ్రామం నుంచి వచ్చిన తాను మిస్ వరల్డ్ అయ్యానని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ మాదాపూర్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో.. రాష్ట్రవ్యాప్తంగా బాలసదన్‌లలోని 200 మంది అనాథ పిల్లలతో ఫార్చ్యూన్ హాస్పిటాలిటీ, ఇన్‌ఫ్రా నిర్వహించిన కార్యక్రమంలో పిల్లలను ఉద్దేశించి క్రిస్టినా

తరువాయి 2లో

## గ్రూప్-1 అభ్యర్థులకు అన్యాయం చేశారు...

- నియామక పత్రాలు ఇద్దామనుకునేలోపు కోర్టుల్లో కేసులు వేసి.. వారి నోటికాడ కూడు లాగేశారు.. వారిని నిలదీయండి
- సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానంలో సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- పదేళ్లు అధికారంలో ఉన్నవారు వారి కుటుంబ సభ్యుల ఉద్యోగాలకే ప్రాధాన్యమిచ్చారని వ్యాఖ్య

2లో



## సమవుజ్జీల సై




- ఫైనల్లో తొలి అడుగు ఎవరిదో!
- క్వాలిఫయర్ 1లో నేడు పంజాబ్ × బెంగళూరు
- రాత్రి 7.30 నుంచి

**మే 28, సమయం న్యూస్:** ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్‌కు వేళైంది. గురువారం జరిగే తొలి క్వాలిఫయర్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ ఢీకొట్టనుంది. రెండు జట్లు మంచి ఫామ్‌లో ఉన్న నేపథ్యంలో హోరీహోరీ పోరు ఖాయమని అంచనా. లీగ్ దశలో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలవడం ద్వారా ఈ జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన సంగతి తెలిసిందే. ఆడిన 14 మ్యాచ్‌ల్లో పంజాబ్, బెంగళూరు తొమ్మిదేసి మ్యాచ్‌ల్లో నెగ్గాయి. మెరుగైన రన్‌రేట్ ఆధారంగా పంజాబ్ మొదటి స్థానంలో నిలిచింది. అన్‌క్యాప్డ్ ఇండియన్ ఆటగాళ్ల ప్రదర్శన పంజాబ్

తరువాయి 2లో



## రాజ్యసభకు కమల్‌హాసన్

- ఎంఎన్‌ఎం-డీఎంకే ప్రకటన

**మే 28, సమయం న్యూస్ :** మక్కళ్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ నటుడు కమల్‌హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల సమయంలో అధికార డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు రాజ్యసభ సీటు కేటాయించగా అభ్యర్థిగా కమల్‌హాసన్ పేరు ఖరారైంది. ఈ విషయాన్ని ఎంఎన్ఎం డీఎంకే వర్గాలు నిర్ధారించాయి. తమిళనాడుకు చెందిన అన్బుమణి రామదాస్,

తరువాయి 2లో

## నా బలం, బలగం మీరే

- తెదేపా కార్యకర్తలు, నాయకులతో చంద్రబాబు
- తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలబెట్టే శక్తి తెదేపాకే ఉంది
- కడప ఉక్కు పరిశ్రమ పనులు పది రోజుల్లో ప్రారంభం
- గండికోటలో 100 అడుగుల శ్రీకృష్ణదేవరాయల విగ్రహం
- మహానాడు వేదికగా ప్రకటించిన పార్టీ అధినేత

**మే 28, సమయం న్యూస్:** 'నా బలం, బలగం తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులే'నని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించారు. తెలుగు జాతిని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టే శక్తిసామర్థ్యాలు తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉన్నాయని చెప్పారు. 'తెలుగుదేశం పార్టీ హయాంలోనే అందరికీ రక్షణ ఉంటుంది. శాంతిభద్రతల నిర్వహణను కార్యకర్తలు, నేతలెవరూ చేతుల్లోకి తీసుకోవద్దు. తప్పు చేసిన వారికి ఈ రోజైనా, రేపైనా శిక్ష తప్పదు. నా తెదేపా కుటుంబసభ్యులు ఎప్పుడూ నేరాలు, ఘోరాలు చేయలేదు. ఆ క్రమశిక్షణ పాటించండి. ఎవరైనా తప్పు చేశారని తెలిస్తే చెప్పండి. అలాంటి ఎవర్నీ వదిలిపెట్టను. ఎవరైనా రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దు' అని దిశానిర్దేశం చేశారు. తెదేపా జాతీయ అధ్యక్షుడిగా మరోమారు ఎన్నికైన అనంతరం

తరువాయి 2లో



# హైకోర్టు సీజేగా జస్టిస్ ఎ.కె.సింగ్...

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. కొలీజియం ఈ నెల 26న నిర్వహించిన తొలి సమావేశంలోనే మొత్తం 34 మంది న్యాయమూర్తులపై నిర్ణయం తీసుకొంది. జస్టిస్ అపరేష్ కుమార్ మాతృ హైకోర్టు ఝార్ఖండ్. తెలంగాణ హైకోర్టు పూర్వ సీజే జస్టిస్ ఆలోక్ అరాధే ఈ ఏడాది జనవరిలో బాంబే హైకోర్టుకు బదిలీ కావడంతో ఆ స్థానాన్ని జస్టిస్ అపరేష్ కుమార్‌తో భర్తీ చేయనున్నారు. 1965 జులై 7న డాక్టర్ రామ్‌గోపాల్‌సింగ్, డాక్టర్ శ్రద్ధాసింగ్ దంపతుల కుమారుడు జస్టిస్ అపరేష్ కుమార్. ఆయన కుటుంబంలోని పలువురు న్యాయవ్యవస్థలో పనిచేసిన వారే. ఆయన తల్లి వైపు ముత్తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు 6వ ప్రధాన న్యాయమూర్తిగా... తాత శంభూప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా... మామలు జస్టిస్ బిశ్వేశ్వర్‌ప్రసాద్ సింగ్ 200107 మధ్య, జస్టిస్ శివకీర్తిసింగ్ 201316 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా సేవలందించారు. జస్టిస్ అపరేష్ కుమార్ దిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, ఎల్ఎల్‌బీ డిగ్రీ తీసుకున్నారు. 1990లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొని 2000 వరకు పట్నా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2001 నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకూ ఝార్ఖండ్ హైకోర్టులో న్యాయవాద వృత్తిని కొనసాగించారు. రాజ్యాంగం, సివిల్, క్రిమినల్, సర్వీస్, ఆర్బిట్రేషన్, లేబర్ కేసుల్లో న్యాయవాదిగా విశేషానుభవం గడించారు. 2012 జనవరి 24న ఝార్ఖండ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2014 జనవరి 16న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2022 డిసెంబరు 20 నుంచి 2023 ఫిబ్రవరి 19 వరకు ఝార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. 2023 ఏప్రిల్ 17న పదోన్నతిపై త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఇప్పుడు తెలంగాణ హైకోర్టు సీజేగా రానున్నారు.

*** జస్టిస్ రామచంద్రరావు తండ్రి, తాత కూడా న్యాయమూర్తులే**

ఝార్ఖండ్ హైకోర్టు సీజే జస్టిస్ ఎం.ఎస్.రామచంద్రరావును త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పంపాలని కొలీజియం సిఫార్సు చేసింది. 1966 ఆగస్టు 7న హైదరాబాద్‌లో జన్మించిన జస్టిస్ రామచంద్రరావు 1989లో ఉస్మానియా నుంచి ఎల్ఎల్‌బీ డిగ్రీ పొందారు. అదే సంవత్సరం న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. 1991లో యూకేలోని కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్ఎం పట్టా అందుకున్నారు. 2012 జూన్ 29న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2013 డిసెంబరు 4న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2021 ఆగస్టు 31న తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2021 అక్టోబరు 12న పంజాబ్‌హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. అక్కడి నుంచి పదోన్నతిపై 2023 మే 30న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. తర్వాత బదిలీపై 2024 సెప్టెంబరు 25న ఝార్ఖండ్ సీజేగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు త్రిపుర సీజేగా బదిలీ చేస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. జస్టిస్ రామచంద్రరావు తండ్రి జస్టిస్ ఎం.ఎస్.జగన్నాథరావు 19972000 మధ్యలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, లా కమిషన్ ఛైర్మన్‌గా సేవలందించారు. తాత జస్టిస్ ఎం.ఎస్. రామచంద్రరావు 1960 నుంచి 1961 వరకు ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు.

# అమరావతిని చూసి.. దేవేంద్రుడే అసూయ పడాలి

(మొదటిపేజీ తరువాయి)

పాలనాదక్షత, యువనేతగా లోకేశ్ సాధిస్తున్న విజయాలు, అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణం, తెదేపా ప్రభుత్వాల్లో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు.. నేడు చంద్రబాబు నేతృత్వంలో సాగుతున్న సుపరిపాలన, వికసిత భారత్, స్వర్ణాంధ్ర విజన్2047 గురించి ఎన్టీఆర్ వివరించారు. 'ట్యాంక్‌బండ్ నిర్మాణంతో హైదరాబాద్ సికింద్రాబాద్‌లకు నేను సాంస్కృతిక వారధి కడితే, సైబరాబాద్ అనే గొప్ప నగరాన్ని నిర్మించి తెలుగు నేలకు ఆధునిక ప్రపంచాన్ని.. సాంకేతిక వారధిని చంద్రబాబు అందించారు. రూ.లక్షల జీతాన్ని ఏనాడైనా కలగన్నామా? దాన్ని సుసాధ్యం చేసింది తెదేపా ప్రభుత్వమే' అని ఎన్టీఆర్ పేర్కొన్నారు. 'యువత అభ్యున్నతికి ఆనాడు నేను కలలు కన్నాను. ఈనాడు యువగళానికి ప్రాధాన్యమిస్తూ యువశక్తికి పదునుపెడుతూ నా కలల్ని లోకేశ్ నెరవేరుస్తున్నారు. అందుకే గగనసీమ నుంచి అయ్యారే.. భళా మనవడా.. భళా.. అని మురిసిపోతున్నాను' అని అభినందించారు. 'చంద్రబాబు రూపొందించిన పీ4 ప్రణాళిక మహాద్భుతం' అని ప్రశంసించారు.

# నా బలం, బలగం మీరే

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తలు, నేతలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. 'మరో రెండేళ్లకు జాతీయ అధ్యక్షుడిగా ఎంపిక చేసిన అందరికీ ధన్యవాదాలు. భగవంతుడిచ్చిన శక్తిని ఉపయోగించుకుని పార్టీని సమర్థంగా నడిపించా. మీరంతా నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా' అని హామీ ఇచ్చారు. 'కడప మహానాడు ఎంతో ప్రత్యేకం. గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగింది. నేతలు, కార్యకర్తల్లో పట్టుదల కనిపించింది. అర్థవంతమైన చర్చలు జరిగాయి. ఆరు శాసనాలు రూపొందించుకున్నాం. రాబోయే 40 ఏళ్లకు ప్రణాళిక తయారు చేసుకున్నాం' అని చెప్పారు. పేదల ఇళ్లకు వెళ్లి కప్పు కాఫీ తాగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని వివరించాలని.. సిలిండర్, గ్యాస్ మనమే ఇచ్చామని చెప్పే బాధ్యత తీసుకోవాలని సూచించారు.

**ఇతర రాష్ట్రాల్లోని ప్రాజెక్టులు మనకెందుకు?**

రక్షణ రంగంలోని ప్రాజెక్టులను రాయలసీమలో ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరామన్నారు. 'రాష్ట్రంలో ఐదు ప్రాంతాలను ప్రతిపాదించాం. నాగాయలంక దొనకొండ, అనంతపురం ప్రాంతం, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ.. డిఫెన్స్‌కు అవసరమైన డ్రోన్లు తయారు చేసుకోవచ్చు. విశాఖను నావల్ హబ్‌గా తయారు చేసి రక్షణ రంగ పరిశ్రమలు పెట్టాలని కోరాం. ఇవన్నీ వస్తే మన యువతకు ఉద్యోగాలొస్తాయి. స్టార్టప్‌లు వస్తాయి. లేపాక్షి ఓర్వకల్లు హబ్‌గా ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటు చేస్తాం' అని వివరించారు. 'విమాన తయారీ సంస్థల ఏర్పాటుకు అనంతపురం జిల్లా లేపాక్షి ప్రాంతం అనువైందని రక్షణ మంత్రికి చెప్పాను. బెంగళూరు నుంచి హెచ్ఏఎల్ మార్చాలని నేను కోరానని కర్ణాటకలో కొందరు అంటున్నారు. నేనెప్పుడూ అలాంటి పని చేయను. ఇతర రాష్ట్రాల్లోని ప్రాజెక్టులు అడగాలని.. చెడ్డపేరు తెచ్చుకోవాలని తెదేపాకు లేదు' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# 10 భారీ పారిశ్రామిక పార్కులు!

అమరావతి: రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 10 భారీ పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పారిశ్రామికవేత్తల నుంచి డిమాండ్ ఉన్న ప్రాంతంలో ఏపీఐఐసీ వద్ద అందుబాటులో ఉన్న భూముల్లో వాటిని ప్రతిపాదించింది. విశాఖచెన్నై (వీసీ), హైదరాబాద్ బెంగళూరు (హెచ్‌బీ) పారిశ్రామిక కారిడార్లకు సమీపంలో కొన్ని పార్కులను ప్రతిపాదించింది. ఇందులో భాగంగా కల్పించే మౌలిక సదుపాయాలను వినియోగించుకునేలా అనకాపల్లి, కర్నూలు జిల్లాల్లో కొన్ని పార్కులను అభివృద్ధి చేసేందుకు నిర్ణయించింది. గుత్తేదారుల ఎంపికకు ఇప్పటికే ఆసక్తి వ్యక్తీకరణ(ఈఓఐ) ప్రకటన జారీ చేసింది. మొత్తం 4,012.46 ఎకరాలను పార్కుల కోసం ప్రతిపాదించింది. ఆసక్తి ఉన్న సంస్థలు జూన్ 6లోగా బిడ్‌లు దాఖలు చేసుకోవాలని గడువు నిర్దేశించింది.

**గుత్తేదారులకూ ప్రయోజనం కల్పించేలా..**

- గుత్తేదారు సంస్థల నుంచి వచ్చే స్పందన మేరకు.. పార్కు అభివృద్ధి చేయడం ద్వారా వచ్చే ప్రయోజనంలో పెట్టుబడి పెట్టినవారికి, ఏపీఐఐసీ ఎంత ఇవ్వాలనేది ప్రభుత్వం నిర్ణయిస్తుంది.
- ఏపీ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కుల పాలసీ నిబంధనలకు అనుగుణంగా డెవలపర్లకు ప్రోత్సాహకాల చెల్లింపు ఉంటుంది.
- ఒప్పందంలో భాగంగా ప్లగ్ అండ్ ప్లే విధానంలో పరిశ్రమల ఏర్పాటుకు వీలుగా భూముల అభివృద్ధి, గోదాములు, స్కిల్, శిక్షణ కేంద్రాల వంటివి గుత్తేదారు సంస్థ కల్పించాలి.
- మన రాష్ట్రంలో ఉన్న పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వే నెట్‌వర్క్‌లను అనుసంధానించడం. పొరుగు రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసే పార్కులకు అక్కడి నెట్‌వర్క్‌ను వినియోగించుకునేలా ప్రభుత్వం ప్రతిపాదించింది. నగరి దగ్గర ప్రతిపాదించిన పార్కు కోసం తమిళనాడులోని తిరుత్తణి రైల్వే స్టేషన్‌తో పాటు, చెన్నై పోర్టును వినియోగించుకోవాలన్నది ఆలోచన.
- ప్రతిపాదించిన 10 పార్కుల్లో.. ఒకటి రెండు మినహా మిగిలిన వాటికి రైలు, రోడ్డు, పోర్టులకు అనుసంధానంగా ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసింది.
- బిడ్ దక్కించుకున్న గుత్తేదారు సంస్థ పార్కు అభివృద్ధికి మాస్టర్ ప్లాన్, డీపీఆర్‌ను ఏపీఐఐసీతో సంప్రదించి రూపొందించాలి. అవసరమైన నిధుల సర్దుబాటుకు ఉన్న అవకాశాలను వివరించాలి.
- ప్రాజెక్టుకు మార్కెటింగ్ ప్రచారాన్ని కల్పించాలి.
- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నిర్వహణ కల్పించాలి.
- ప్రాజెక్టును వినియోగించుకునే వారి నుంచి వసూలు చేయాల్సిన ఫీజులు, ఛార్జీలు, భూములు కేటాయించినందుకు చెల్లించాల్సిన మొత్తాన్ని వసూలు

# గ్రూప్-1 అభ్యర్థులకు అన్యాయం చేశారు



(మొదటిపేజీ తరువాయి)

పదేళ్లు అధికారంలో ఉన్నవారు ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయకుండా వారి కుటుంబ సభ్యుల ఉద్యోగాలకే ప్రాధాన్యమిచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఎంపీగా ఓడిపోయిన ఆరు నెలలకే ఎమ్మెల్సీ ఉద్యోగం ఇచ్చారని, గ్రూప్ 1, 2, డీఎస్సీ నోటిఫికేషన్లు వేయకుండా కాలయాపన చేశారని విమర్శించారు. తాము అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలను ఇచ్చామని, ప్రైవేటు, కార్పొరేటు సంస్థల్లో లక్షమందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. కిందటి సంవత్సరం ఎస్సీ గురుకుల విద్యాలయాల్లో చదివి ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ఇంజినీరింగ్, మెడికల్ తదితర విభాగాల్లో సీట్లు పొందిన విద్యార్థులకు బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ముఖ్యమంత్రి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ''అప్పటి ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు ప్రకటించండని నిరుద్యోగులు ఆందోళన చేస్తే వివిధ స్కీముల ద్వారా రుణాలిస్తాం. తీసుకోండంటూ సలహా ఇచ్చారు. డిగ్రీలు, పీజీలు పూర్తి చేసిన వారు చెప్పులు కుట్టాలా? చేపలు పట్టాలా? ఎస్టీ యువకులను పందులను పెంచండంటూ సలహాలిచ్చారు. గ్రూప్ 1కు ఎంపికైన వారికి నియామక పత్రాలు ఇద్దామనుకునేలోపు నోటికాడ కూడు లాగేసినట్టు కోర్టుల్లో కేసులు వేయించారు. వారిని నిలదీయండి. వరుసగా ఉద్యోగాల నోటిఫికేషన్లను విడుదల చేస్తే అభ్యర్థులు పరీక్షలు రాస్తారు. ఉద్యోగాలు రానివారు ప్రత్యామ్నాయాలను ఎంచుకుంటారు. నోటిఫికేషన్లతో మభ్యపెడితే వారి సమయం వృథా అవుతుంది.. వయస్సు పెరుగుతుంది.. సమయం వృథా కాకుండా ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు చేపట్టాం'' అని సీఎం వివరించారు.

**ఆకర్షణలవైపు మళ్లొద్దు...పదేళ్లు కష్టపడండి**

''జీవితంలో మీరు తొలిమెట్టు ఎక్కుతున్నారు. చదువుకోకుండా పక్కదారి పట్టించే ప్రలోభాలుంటాయి. వాటికి లోనుకాకుండా కష్టపడి కెరీర్‌లో రాణించండి. పదేళ్లు గట్టిగా నిలబడితే చాలు. ఇంజినీర్లు, డాక్టర్లు, ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లు, ఐఎఫ్ఎస్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులవుతారు. ఆకర్షణల్లో పడితే అంతే.. జీవితాంతం మీరు, మీ తల్లిదండ్రులు బాధపడతారు. కష్టపడండి.. మీలో అపారమైన ప్రతిభ, ఆత్మవిశ్వాసాలున్నాయి'' అని సీఎం అన్నారు. ఎస్సీలు, బీసీలు, మైనార్టీలకు వేర్వేరు గురుకులాలకు బదులుగా... ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. ''సమీకృత గురుకుల పాఠశాలల పేరుతో రూ.25 వేల కోట్లు వృథా చేస్తున్నారంటూ ఓ రాజకీయ పార్టీకి చెందిన పత్రిక విమర్శలు చేసింది. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వారు సంక్షేమాన్ని చిన్నచూపు చూశారు. ఇప్పుడు మేము సంక్షేమాన్ని మరో స్థాయికి తీసుకెళ్తున్నాం'' అని సీఎం రేవంత్ వివరించారు.

# సమవుజ్జీల సై

(మొదటిపేజీ తరువాయి)

విజయాల్లో కీలకమైతే.. సూపర్‌స్టార్లు బెంగళూరును బలమైన స్థితిలో నిలిపారు. తొలి క్వాలిఫయర్‌లో విజేత నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టు ఫైనల్లో చోటు కోసం ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టుతో తలపడాల్సివుంటుంది. ఉత్సాహంగా ఆర్సీబీ: టోర్నీ ఆరంభం నుంచి విశేషంగా రాణిస్తోన్న ఆర్సీబీ.. బయటి మ్యాచ్‌లన్నింటిలోనూ గెలిచింది. ఆఖరి మ్యాచ్‌లో లఖ్‌నవూపై కొండంత లక్ష్యాన్ని ఛేదించి రెట్టించిన ఉత్సాహంతో పోరుకు సిద్ధమైంది. అన్ని విభాగాల్లోనూ మెరుగ్గా కనిపిస్తోంది. విరాట్ కోహ్లి సూపర్ ఫామ్ ఆ జట్టుకు పెద్ద సానుకూలాంశం. అతడు అలవోకగా అర్ధశతకాలు సాధిస్తున్నాడు. పవర్‌ప్లేల్లో మరో ఓపెనర్ సాల్ట్ విధ్వంసం సృష్టిస్తున్నాడు. మిడిల్ ఆర్డర్‌లో జితేశ్ శర్మ చెలరేగుతుండడం బెంగళూరు సంతోషాన్నిస్తోంది. గత మ్యాచ్‌లో అతడు విరుచుకుపడ్డ తీరు పంజాబ్‌కు హెచ్చరికే. టోర్నీ ఆఖరి దశకు వచ్చేసరికి గాయాలు ఆర్సీబీని కలవరపరిచాయి. కానీ ఇప్పుడు కాస్త మెరుగే.. ఆ జట్టు కీలక ఫాస్ట్‌బౌలర్, విజయాల్లో కీలక పాత్ర పోషించిన జోష్ హేజిల్‌వుడ్ పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. అతడు ఎప్పటిలాగే విజృంభించాలని ఆర్సీబీ ఆశిస్తోంది. గత మ్యాచ్‌లో నువాన్ తుషార సూపర్‌గా బౌలింగ్ చేశాడు. కానీ హేజిల్‌వుడ్ కోసం అతణ్ని పక్కన పెట్టక తప్పకపోవచ్చు. తొడకండరాల గాయంతో బాధపడుతోన్న టిమ్ డేవిడ్ అందుబాటులో ఉండే అవకాశం లేదు. హేజిల్‌వుడ్.. భువనేశ్వర్, యశ్ దయాళ్, షెపర్డ్‌లతో పేస్ బాధ్యతలు పంచుకుంటారు. కృనాల్, సుయశ్ స్పిన్ భారం మోస్తారు. లీగ్ దశలో ఈ వేదికలో పంజాబ్‌పై గెలవడం బెంగళూరు విశ్వాసాన్ని పెంచే విషయమే.

# కలలు పెద్దవని కంగారొద్దు!

(మొదటిపేజీ తరువాయి)

పిజ్కోవా మాట్లాడారు. అందరికీ విద్య అందుబాటులో ఉండాలన్నది తన అభిమతమన్నారు. టాంజానియాలో పిల్లలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు పాఠశాలను నిర్మించినట్లు వివరించారు. విద్యకు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.మిస్ ఇండియా నందినీ గుప్తా మాట్లాడుతూ.. తాను చిన్న గ్రామంలో రైతు కుటుంబం నుంచి వచ్చానని.. పంట పొలాల్లో పెరిగానన్నారు. మిస్‌వరల్డ్ కుటుంబం పిల్లలకు అండగా ఉంటుందన్నారు. టీచర్లు చెప్పే వాటిని అనుసరిస్తూ విశ్వసనీయ సంస్థలతో ముందుకు సాగాలని పిల్లలకు మిస్‌వరల్డ్ సంస్థ ఛైర్‌పర్సన్ జూలియా మోర్లే సూచించారు. జీవితంలో ఎత్తుపల్లాలు సహజమని.. ఓటమికి నిరాశ చెందకుండా ముందుకు సాగాలని మిస్ కెనడా ఎమ్మా మోరిసన్ పేర్కొన్నారు. మిస్ నైజీరియా జోయ్ మోజిసోలో రైమీ మాట్లాడుతూ.. చిన్నప్పుడే తన తల్లిదండ్రులు చనిపోయారని.. అలాగని తాను జీవితంలో కుంగిపోయి అక్కడే ఆగిపోలేదని.. ఈ స్థాయి వరకు రాగలిగానన్నారు. కార్యక్రమంలో ఫార్చ్యూన్ హాస్పిటాలిటీ, ఇన్‌ఫ్రా ఛైర్మన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విక్టోరియా హోం నూతన భవన నిర్మాణానికి రూ.1.85 కోట్లను ఫార్చ్యూన్ సంస్థ కె.సి.పుల్లయ్య ఫౌండేషన్‌కు విరాళంగా అందించింది. చిన్నారులకు బహుమతులను అందజేశారు.


# హైకోర్టు సీజేగా జస్టిస్ ఎ.కె.సింగ్

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. కొలీజియం ఈ నెల 26న నిర్వహించిన తొలి సమావేశంలోనే మొత్తం 34 మంది న్యాయమూర్తులపై నిర్ణయం తీసుకొంది. జస్టిస్ అపరేష్ కుమార్ మాతృ హైకోర్టు ఝార్ఖండ్. తెలంగాణ హైకోర్టు పూర్వ సీజే జస్టిస్ ఆలోక్ అరాధే ఈ ఏడాది జనవరిలో బాంబే హైకోర్టుకు బదిలీ కావడంతో ఆ స్థానాన్ని జస్టిస్ అపరేష్ కుమార్‌తో భర్తీ చేయనున్నారు. 1965 జులై 7న డాక్టర్ రామ్‌గోపాల్‌సింగ్, డాక్టర్ శ్రద్ధాసింగ్ దంపతుల కుమారుడు జస్టిస్ అపరేష్ కుమార్. ఆయన కుటుంబంలోని పలువురు న్యాయవ్యవస్థలో పనిచేసిన వారే. ఆయన తల్లి వైపు ముత్తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు 6వ ప్రధాన న్యాయమూర్తిగా... తాత శంభూప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా... మామలు జస్టిస్ బిశ్వేశ్వర్‌ప్రసాద్ సింగ్ 2001 07 మధ్య, జస్టిస్ శివకీర్తిసింగ్ 201316 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా సేవలందించారు. జస్టిస్ అపరేష్ కుమార్ దిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, ఎల్ఎల్‌బీ డిగ్రీ తీసుకున్నారు. 1990లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొని 2000 వరకు పట్నా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2001 నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకూ ఝార్ఖండ్ హైకోర్టులో న్యాయవాద వృత్తిని కొనసాగించారు. రాజ్యాంగం, సివిల్, క్రిమినల్, సర్వీస్, ఆర్బిట్రేషన్, లేబర్ కేసుల్లో న్యాయవాదిగా విశేషానుభవం గడించారు. 2012 జనవరి 24న ఝార్ఖండ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2014 జనవరి 16న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2022 డిసెంబరు 20 నుంచి 2023 ఫిబ్రవరి 19 వరకు ఝార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. 2023 ఏప్రిల్ 17న పదోన్నతిపై త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఇప్పుడు తెలంగాణ హైకోర్టు సీజేగా రానున్నారు.

**జస్టిస్ రామచంద్రరావు తండ్రి, తాత కూడా న్యాయమూర్తులే**

ఝార్ఖండ్ హైకోర్టు సీజే జస్టిస్ ఎం.ఎస్.రామచంద్రరావును త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పంపాలని కొలీజియం సిఫార్సు చేసింది. 1966 ఆగస్టు 7న హైదరాబాద్‌లో జన్మించిన జస్టిస్ రామచంద్రరావు 1989లో ఉస్మానియా నుంచి ఎల్ఎల్‌బీ డిగ్రీ పొందారు. అదే సంవత్సరం న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. 1991లో యూకేలోని కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్ఎం పట్టా అందుకున్నారు. 2012 జూన్ 29న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2013 డిసెంబరు 4న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2021 ఆగస్టు 31న తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2021 అక్టోబరు 12న పంజాబ్‌హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. అక్కడి నుంచి పదోన్నతిపై 2023 మే 30న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు.


# రాష్ట్రంలో 'నైరుతి' విస్తరణ

**అత్యంత చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు**



విశాఖపట్నం: నైరుతి రుతుపవనాలు బుధవారం నాటికి రాష్ట్రమంతటా విస్తరించాయి. ఈ సారి పది రోజులు ముందుగానే ఈ నెల 26న రాయలసీమ మీదుగా రాష్ట్రంలోకి ప్రవేశించిన 'నైరుతి' అంతే వేగంగా మూడు రోజుల్లోనే అన్ని జిల్లాలకూ విస్తరించింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. రుతుపవనాలు వేగంగా ముందుకు కదిలేందుకు దోహదం చేసిందని వాతావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వాయవ్య బంగాళాఖాతంలో ఒడిశా తీరానికి సమీపంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది ఉత్తర దిశగా కదులుతూ గురువారం నాటికి వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో రాబోయే రెండో రోజులు కోస్తాంధ్రలో భారీ వర్షాలతోపాటు ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. గురువారం అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో, శుక్రవారం అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఈ నెల 31 వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు సూచించారు. విశాఖలో అలలు ముందుకు దూసుకురావడంతో ఆ తీవ్రతకు పలు చోట్ల తీరం కోతకు గురైంది.

# హైదరాబాదులో మరో మెగా స్పోర్ట్స్ ఈవెంట్

* **నేటి నుండి జాతీయ సబ్ జూనియర్ రోయింగ్ ఛాంపియన్ షిప్**
* **ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి కొండా సురేఖ**
* **ఏర్పాట్లు పరిశీలించిన స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి**

అంబర్ పేట,మే, 28 (సమయం న్యూస్) : ఈరోజునుండి 31 31 మే వరకు హుస్సేన్ సాగర్ లేక్ లో 26వ సబ్ జూనియర్ జాతీయ రోయింగ్ ఛాంపియన్ షిప్ కు పోటీలు జరగనున్నాయి. అండర్ 13 అండర్ 15 బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగాల్లో జరిగే ఈ పోటీలలో 23 రాష్ట్రాల నుండి దాదాపు దాదాపు 350 మంది రోయర్లు ఇందులో పాల్గొనబోతున్న ఈ పోటీలను ఈరోజు శాఖ మరియు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.పీ. మిథున్ రెడ్డితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన క్రీడాకారులు టెక్నికల్ అఫీషియల్సుకు చేసిన ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ జరూర్ ఆనా అన్న నినాదంతో టూరిజం ప్రమోషన్ కు కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం స్పోర్ట్స్ టూరిజాన్ని కూడా ప్రమోట్ చేసే చర్యల్లో భాగంగా ఎన్నో జాతీయ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో గత ఏడాది కాలంగా , రాష్ట్రంలో ఉన్న అన్ని క్రీడా మైదానాలు క్రీడాకారులతో కళ కళ లాడుతున్నాయని, క్రీడారంగంలో కొత్త జోష్ తో కార్యక్రమాలు నడుస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు కూడా అత్యంత వైభవంగా దిగ్విజయంగా కొనసాగుతున్నాయని, గతంలో లోకన్నా రెట్టింపు సంఖ్యలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన అన్నారు. ఉచిత యోగ జుంబా డ్యాన్స్ ఏర్పాటు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రతిరోజు మైదానానికి వచ్చి ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. మరిన్ని జాతీయ, అంతర్జాతీయ టోర్నమెంట్లకు హైదరాబాద్ వేదిక కాబోతోందని ఆయన తెలిపారు. నాలుగు సంవత్సరాల తర్వాత ఈ టోర్నమెంట్ కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వబోతుందని, స్పోర్ట్స్ అథారిటీ తరఫున సంపూర్ణ సహకారం అందజేస్తూ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.పీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో రోయింగ్ క్రీడాభివృద్ధికి ఈ పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో వివిధ క్రీడా సంఘాలు పలు జాతీయ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ ను వేదికగా ఎంచుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత రోయింగ్ కోచ్ ఇస్మాయిల్, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్ అడ్మినిస్ట్రేటర్ ఎన్ కె గోకుల్, అసోసియేషన్ కార్యదర్శి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమ నేత, కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు పలు ఆహ్వానాలు, వినతులు

కుత్బుల్లాపూర్, మే 28, సమయం న్యూస్ : ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారిని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

## అనాధాల సేవలో VFO ఫౌండేషన్ టీమ్

అంబర్ పేట, మే 28 (సమయం న్యూస్) అంబర్ పేట నాయి బ్రాహ్మణ సోదరులు మంగళవారం నాడు సమాజసేవలో భాగంగా SHF నాదర్ గుల్, బడంగ్ పేట ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్న వృద్ధులకు ఉచితంగా హెయిర్ కటింగ్ చేసి అల్పాహారం అందించారు. వారు చేస్తే సేవకు స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట కొండూరు శ్రీకాంత్, S.రామకృష్ణ ,E. శ్రీకాంత్, రాకేశ్ చెర్యల. తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

* **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ మే28(సమయం న్యూస్) : రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సారంగాపూర్, జామ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పి.ఎస్.సి.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ధాన్యం తూకం, లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలి ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న హమాలీలతో పాటు ప్రతి కేంద్రంలో మరో 20 మంది అదనపు కూలీలను సమకూర్చి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. వరి ధాన్యం కొనుగోలు పై ఎటువంటి అపోహాలకు లోనుకావద్దని, రైతులందరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. అనంతరం జామ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ధాన్యపు తేమ శాతం, తూకం ప్రక్రియలను పరిశీలించారు. మిల్లర్లు ధాన్యంలో కోత విధిస్తున్నారని రైతుల నుంచి ఫిర్యాదు రావడంతో, కలెక్టర్ మిల్లర్‌తో మాట్లాడి అటువంటి చర్యలు తగవని స్పష్టంచేశారు. ధాన్యంలో ఎటువంటి కోతలూ లేకుండా, తూకం వేసి, తక్షణమే మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, జిల్లా మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ శ్రీదేవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్ పేట,మే,28(సమయం న్యూస్) : అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మరియు నల్లకుంట కార్పొరేటర్ అమృత తో కలిసి నల్ల కుంట డివిజన్ నరసింహ బస్తి లో సుమారు 45 లక్షల రూపాయలతో నూతన మంచినీటి పైప్ లైన్ మరియు సిసి రోడ్ పనులను ప్రారంభించడం జరిగింది.మంచినీటి పైప్ లైన్ కొరకు 5 లక్షల రూపాయలు మరియు సిసి రోడ్ నిర్మాణానికి 40 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ విష్ణువర్ధన్ రావు , అసిస్టెంట్ ఇంజనీర్ రోహిత్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ , ఏఈ ప్రశాంత్ , వర్కింగ్ స్పెక్టర్ నరేందర్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్, ఇతర బస్తి నాయకులు బిఆర్ఎస్ లీడర్లు పాల్గొన్నారు.

# పంటనష్ట పరిహారం నిధుల విడుదల

హైదరాబాద్ మే28(సమయం న్యూస్) : రాష్ట్రంలో గత రెండు నెలలుగా పలుధఫాలుగా వడగళ్ల వాన మరియు అకాలవర్షాలకు పంట నష్టం సంభవించగా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాను సారం వ్యవసాయ శాఖ వారు రైతు వారీ పంటనష్టం అంచనవేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరిగింది. ఒక వైపు పంటల కొనుగోళ్ళను చేపడుతున్న ప్రభుత్వం, పంట నష్టపోయిన రైతులను కూడా ఆదుకోవాలని, అట్టి నష్ట పరిహారాన్ని కూడా రైతుల ఎకౌంట్లలో నేరుగా జమ చేసేందుకు వీలుగా సర్వేకు ఆదేశాలివ్వగా నివేదికలు ప్రభుత్వానికి సమర్పించడమైనది. దాదాపు 29 జిల్లాల్లో 41,361 మంది రైతులకు సంబంధించి 5,528 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని అధికారులు అంచనా వేయడమైనది. దీనికి సంబంధించిన 51.528 కోట్లు నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇట్టి నిధులను సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకొని త్వరలోనే నష్టపోయిన రైతుల ఎకౌంట్లలో జమ చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు ఆదేశించడమైనది. రాష్ట్ర వ్యాప్తంగా వరి 36,424 ఎకరాలు, మొక్కజొన్న 3,266 ఎకరాలు, జొన్న 470 ఎకరాలు, ఉద్యాన పంటలు 6,589 ఎకరాలు, ప్రత్తి 4753 ఎకరాలలు మరియు ఇతర పంటలు 477 ఎకరాలలో (ప్రాణహిత వరదల మూలంగా సంభందించిన నష్టం) పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేసారు.



## స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి

అంబర్ పేట,మే, 28 (సమయం న్యూస్) : ఎన్టీఆర్ ఘాట్ నందమూరి తారక రామారావు ఘాట్ వద్ద పూలతో ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ బీసీ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ లింగ గౌడ్. ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో సామాజిక న్యాయం అందించి బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించి పటేల్, పట్వారి వ్యవస్థను రద్దుచేసి బీసీలకు రాజకీయ అవకాశం కల్పించిన గొప్ప మనిషి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఎన్టీఆర్ అభిమాని చిట్టీ శ్రీధర్, తెలంగాణ బీసీ జాగృతి అధ్యక్షులు కేపీ మురళి కృష్ణ పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ



మెదక్ మే28(సమయం న్యూస్) : బుధవారం చేగుంట మండలకేంద్రంలోని శ్రీనివాస ఫెర్టిలైజర్ షాపును మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్ను మరియు ఎరువుల నిలువలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లాలో రైతులకు ఎరువులు విత్తనాలు పురుగుమందులు సకాలంలో నాణ్యమై అందే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాలను నియంత్రణలో భాగంగా వ్యవసాయ ,పోలీస్ శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాల షురూ చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు ఎరువులు, పురుగుమందుల షాపుల యజమానులు ఎక్స్పరి డేట్ లోపు అమ్మాలని, నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం ద్వారా సూచించిన నాణ్యమైన పత్తి విత్తనాలు ఉపయోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అవసరానికి అనుగుణంగా పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపాలని నిరంతర తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించడం జరిగింది అన్నారు, నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని సూచించారు. జిల్లావ్యాప్తంగా యూరియా 8,115 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 745 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 2,738మెట్రిక్ టన్నులు, పొటాష్ 450మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్ఫేట్ 280మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 12326 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతు సేవా కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు. ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు, అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకుడు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కూర్మాచలంను లండన్ లో పరామర్శించిన కేటీఆర్

* **గుండె సంబంధిత ఆపరేషన్ తరువాత కోలుకుంటున్న అనిల్-లండన్ ఏయిర్ పోర్ట్ నుంచి నేరుగా అనిల్ ఇంటికి వెళ్లిన కేటీఆర్**
* **త్వరగా కోలుకొని, మళ్ళీ పార్టీ కార్యక్రమాల్లో పూర్తిస్థాయిలో పాల్గొనాలని ఆకాంక్షించిన కేటీఆర్**

హైదరాబాద్ మే28(సమయం న్యూస్) : మలిదశ ఉద్యమకాలంలో దశాబ్దం పాటు యునైటెడ్ కింగ్ డమ్ లో తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఫిలిం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ అనిల్ కూర్మాచలం ను వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు పరామర్శించారు. ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని కోలుకుంటున్న అనిల్ ఇంటికి లండన్ ఏయిర్ పోర్ట్ నుంచే కేటీఆర్ వెళ్లారు. అనిల్ ను ఆప్యాయంగా పలకరించి ఆరోగ్యస్థితిపై వాకబు చేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కేసీఆర్ అంటే అంతులేని అభిమానంతో, అత్యంత నిబద్ధతతో పార్టీ కోసం రెండు దశాబ్దాలు నుంచి పనిచేసే అనిల్ త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్షించారు. మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో మునపటి జోష్ తో పాల్గొనాలని కోరుకున్నారు. ప్రస్తుతం తాను బాగానే ఉన్నానని కేటీఆర్ కు తెలిపిన అనిల్, తనను పరామర్శించేందుకు వచ్చినందుకు ధన్యవాదాలు చెప్పారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



జిన్నారం,మే 28, సమయం న్యూస్ ; సంగారెడ్డి జిల్లా జిన్నారం, గుమ్మడిదల మండలాల పరిధిలోని బొంతపల్లి, దోమడుగు పారిశ్రామిక వాడల్లో గురువారం దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ లో గల 33/11 కె.వి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని గుమ్మడిదల ఏ డి ఈ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి నివాస్, నల్లవల్లి, సోలక్ పల్లి శివానగర్, సబ్ స్టేషన్ లలో కూడా మరమ్మత్తుల నిమిత్తం ఆయా గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన అన్నారు. వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏడి దుర్గాప్రసాద్, బొంతపల్లి ఏఈ రవీందర్, జిన్నారం ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కమ్మ సంఘంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో
# ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి



బోధన్ పట్టణం, మే 28, సమయం న్యూస్ : తెలుగు చలనచిత్ర రంగానికీ, రాజకీయ రంగానికీ ఎనలేని సేవలందించిన నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని కమ్మ సంఘం ప్రాంగణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ఎన్టీఆర్ అభిమాన సంఘం, ఎన్టీఆర్ ట్రస్ట్ హైదరాబాదు అనుబంధంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, కమ్మ సంఘం అధ్యక్షుడు పల్లెంపాటి శివన్నారాయణ, బీజేపీ నాయకుడు అడ్లూరి శ్రీనివాస్, ఎన్టీఆర్ అభిమాన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించబడింది. పలువురు అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తూము శరత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగువారి గౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు. పల్లెంపాటి శివన్నారాయణ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల పేదల కొరకు ఎన్టీఆర్ విశేష కృషి చేశారని, పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, నేటికీ అవి అమలవుతున్నాయని ఎన్టీఆర్ సేవలకు గుర్తింపుగా భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దూప్ సింగ్, ఎన్టీఆర్ అభిమాన సంఘ ప్రముఖులు కృష్ణమోహన్, హరినాథ్ బాబు, పావులూరి వెంకటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, రఘు, శ్రీధర్, పావులూరి నాగవేంద్ర, సచిన్ పటేల్ తదితరులు ఎన్టీఆర్ అభిమాన సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.



# సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం

* **ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి**

గుమ్మడిదల ,మే 28 , సమయం న్యూస్ : సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేద్దామని, ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రం లోని రైతువేదికలో జరిగిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేద్దామని,శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు రైతుల పంట దిగుబడులను పెంచడానికి సహాయపడతాయని ఆయన అన్నారు. రైతులు ఏ ఏ భూములలో ఏ ఏ పంటలు వేయాలో వివరించారు. వాతావరణానికి అనుకూలంగా సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానంద రెడ్డి, శాస్త్రవేత్తలు డాక్టర్ జానకి, డాక్టర్ హేమలత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



మహబూబ్ నగర్ మే28( సమయం న్యూస్) : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసి కాటా వేసిన ధాన్యం ను వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు బుధవారం జిల్లా కలెక్టర్ నవాబ్ పేట్ మండలంలో పర్యటించారు. మండలం లో గురుకుంట గ్రామం ఐ.కె.పి, ద్వారా ఏర్పాటు చేసిన ధ్యాన్యం కొనుగోలు కేంద్రం ను, ప్రాథమిక వ్యవసాయ సంఘం ద్వారా (పి.ఎ.సి. ఎస్) కొల్లూరు గ్రామం లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ల ను కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం తనిఖీ చేశారు. గురుకుంట గ్రామం ఐ.కె.పి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమ శాతం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేమ ,నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం ను త్వరగా కొనుగోలు కేంద్రంకు టాగ్ చేసిన రైస్ మిల్లకు రవాణా చేయాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం పరిమాణం, రవాణా గురించి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా టార్పాలిన్స్ , గన్ని సంచులు, అందుబాటులో ఉంచుకోవాలని, సూచించారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. తర్వాత ప్రాథమిక వ్యవసాయ సంఘం (పి.ఎ.సి. ఎస్) కొల్లూరు గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను తనిఖీ చేశారు కేంద్రంలో ధాన్యం లోడ్ చేసిన లారీలను పరిశీలించారు రైతులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.



# మెదక్ జిల్లా కలెక్టర్ కు విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానం

* **శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్!!**

శివంపేట్ మే 28 (సమయం న్యూస్) : శ్రీ గురు పీటం చారిటబుల్ ట్రస్ట్ గూడూర్ గ్రామం శివంపేట మండలం మెదక్ జిల్లా తెలంగాణలో మొట్టమొదటిసారిగా నిర్మించిన జగద్గురు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కలియుగ అవతార్ల మరియు గురుపరంపర అద్భుత దేవాలయము ఆది వృక్షాల సహిత పంచవటి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జూన్ 3 నుండి 5 వరకు జరిగే దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి రావలసిందిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ లకు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ తరపున ఫౌండర్ చైర్మన్ జి శివకుమార్ గౌడ్ గౌరవ సభ్యులు జి శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి కలిసి ఆహ్వానించడం జరిగినది కలెక్టర్ స్పందిస్తూ తప్పకుండా జూన్ 5 నాడు జరిగే విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి వస్తావని తెలియజేశారు.

# జిల్లాలో అతి వేగంగా ధాన్యం కొనుగోలు

* **ముగింపు దశలో కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు**
* **గతం కంటే వేగంగా రైతులకు చెల్లింపులు**
* **సన్నలకూ బోనస్**
* **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి మే 28(సమయం న్యూస్) : రబి సీజన్ కు ధాన్యం సేకరణ అతివేగంగా జరుగుతుందని, ముగింపు దశలో కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, గత కంటే జిల్లాలో రైతులకు వేగంగా చెల్లింపులు జరిగాయనీ, అదనంగా సన్నాళ్లకు బోనస్ కూడా వర్తింపజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 2022 2023 సంవత్సరంలో ఈ రోజు 285 2023 నాటికి రబి సీజన్లో 78824.660 మెట్రిక్ టన్నుల దాన్యం సేకరించగా ,129 కోట్ల రూపాయలు చెల్లింపులు జరిగాయని, అందులో 12,913 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందన్నారు. అలాగే 2023 24 సంవత్సరంలో ఈరోజు 28 5 2024 నాటికి 10,0542.720 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా, 126 కోట్ల రూపాయలు చెల్లింపులు జరిగాయి అన్నారు. ఆ సంవత్సరంలో 14,776 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. ఈ సంవత్సరంలో గతం కంటే భిన్నంగా ఎక్కువ కొనుగోలు ఎక్కువ చెల్లింపులు అదనంగా సన్నాలకు బోనస్ అందించడం జరిగిందని 2024 2025 సంవత్సరం 28 5 2025 వ తేదీ నాటికి జిల్లాలో 12,1472.080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 237 కోట్ల రూపాయలు రైతులకు చెల్లింపులు జరిగాయన్నారు. అదనంగా సన్నాలకు బోనస్ గా 1.72 కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగిందని తెలిపారు. 19,166 మంది రైతులకు లబ్ది చేకూరిందని ఎప్పటి వరకు ఇది జిల్లాలో అత్యధికం అని అన్నారు. గతం కంటే జిల్లాలో అత్యధిక ధాన్యం సేకరణ, రైతులకు చెల్లింపులు జరిగాయని, గత ప్రభుత్వంలో సన్నాలకు బోనస్ ఇవ్వలేదు.. ఇప్పుడు బోనస్ కూడా వెచ్చించారని ఇది రైతులకు శుభప్రదమని తెలిపారు.

# బక్రీద్ పండుగ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



నిర్మల్ మే 28(సమయం న్యూస్) : బక్రీద్ పండుగను శాంతియుతంగా, సమగ్రంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన బక్రీద్ పీస్ కమిటీ సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే జూన్ నెలలో జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ఈద్గా ప్రదేశాల్లో పిచ్చి మొక్కలను తొలగించి, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులకు టెంటులు, షామియానాలు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఈద్గా ప్రదేశాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితిని పర్యవేక్షించి, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టి సరఫరా పునరుద్ధరించాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాపించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చ్చరించారు. అన్ని మతపరమైన వేడుకలను అన్నదమ్ములమయిన భావంతో శాంతియుతంగా జరుపుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బక్రీద్ పండుగ సందర్భంగా పోలీసు శాఖ తరపున జిల్లాలో పటిష్ఠ భద్రతా చర్యలు చేపడతామని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పోలీస్ బలగాలు అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, పీస్ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధాపూర్ రిజర్వాయర్ వద్ద అటవీ-రెవెన్యూ భూములపై సంయుక్త సర్వే

బోధన్ డివిజన్, వర్ని మండలం, మే 28, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా, బోధన్ డివిజన్, వర్ని మండలం సిద్ధాపూర్ రిజర్వాయర్ వద్ద ఉన్న అటవీ భూమి మరియు రెవెన్యూ భూమి మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించేందుకు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆధ్వర్యంలో సంయుక్త సర్వేను బుధవారం రోజున నిర్వహించబడింది. ఈ సర్వేలో వర్ని తహశీల్దార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (FRO), వర్ని మండల సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు. వివాదాస్పద భూభాగాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన అధికారులు, అటవీ శాఖ మరియు రెవెన్యూ శాఖల హద్దుల మధ్య స్పష్టత తీసుకురావడం కోసం నిఖార్సైన సర్వే మరియు పరిశీలన నిర్వహించారు. ఈ సర్వే అనంతరం, సంబంధిత అధికారులకు వివరణాత్మక నివేదికలు, రెవెన్యూ మ్యాప్‌లు (స్కెచ్‌లు) సమర్పించాల్సిందిగా సూచనలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూ హక్కుల స్పష్టతను నిర్ధారించడం, భవిష్యత్తులో భూ వివాదాలు నివారించడం ఈ తనిఖీ ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. సర్వే ప్రక్రియ పూర్తి అయిన తర్వాత తుది నివేదికల ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకోనున్నారు. ఈ చర్య ద్వారా స్థానిక ప్రజలకు భూమిపై నిబంధిత హక్కులు కలుగుతాయని, ప్రజా సమస్యలు పరిష్కార దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు వేయబడిందని అధికారులు తెలిపారు.

# గుర్రం గడ్డ ద్వీప గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



జోగుళాంబ గద్వాల మే 28(సమయం న్యూస్) : సేకరించిన వరి ధాన్యానికి వెంటనే చెల్లింపులు జరగేలా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల మండల కేంద్రంలోని గుర్రం గడ్డ ద్వీప గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి, మిగిలి ఉన్న ధాన్యం 17 శాతం తేమ రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం కాంటా వేసిన బస్తాలను మిల్లులకు ఎప్పటికప్పుడు వేగవంతంగా మిల్లులకు తరలించాలని సూచించారు. వరి ధాన్యానికి త్వరితంగా చెల్లింపుల కోసం ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ తక్షణం పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం సేకరణ గతంతో పోల్చితే ఈ సంవత్సరం అధికంగా సేకరించడం జరిగిందని, ఇప్పటి వరకు 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 100 కోట్ల రూపాయలను 10వేల 500 మంది రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తి చేసి, కొనుగోలు చేసిన 48 గంటలలోపు సంబంధిత రైతుల ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మిగతా 10 శాతం ధాన్యాన్ని మూడు రోజులలో తూకం చేసి వాహనాల ద్వారా మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేశారు. గత రబి సీజన్ లో 3 వేల టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయగా, ఈసారి ఎన్నడు లేని విధంగా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. గతం కంటే 3 వేల శాతం వరి ధాన్యం అధికంగా సేకరించినట్లు వివరించారు. వర్షాలు కురుస్తున్నప్పటికిని రైతులకు ఇబ్బంది కలగకుండా జిల్లాలో వరి ధాన్యం సేకరణ పట్ల అధికారుల కృషిని కలెక్టర్ సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, ఏపీ డి నరసింహులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సాలుర మండలంలో లబ్ధిదారులకు CMRF చెక్కుల పంపిణీ

బోధన్ నియోజకవర్గం, సాలూరు మండలం, మే 28, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం, సాలుర మండల కేంద్రంలో బుధవారం రోజున మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు CMRF (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు. లబ్ధిదారులు తమ ఆరోగ్య అవసరాల కోసం మంజూరైన ఆర్థిక సహాయాన్ని అందుకున్నందుకు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్య వలన పలు కుటుంబాలకు ఆర్థిక ఊరటనిచ్చిందని వారు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజల సంక్షేమమే పార్టీ ధ్యేయమని నాయకులు పేర్కొన్నారు. ఈ తరహా సహాయాలు మరింత మందికి అందేలా చూడాలని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాలుర మండల కాంగ్రెస్ అధ్యక్షులు మందర్న రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. నరేందర్ రెడ్డి, బోధన్ ఏఎంసీ ఇంచార్జ్ చైర్మన్ చీల శంకర్, సాలుర పిఎసిఎస్ చైర్మన్ అల్లే జనార్ధన్, అల్లే రమేష్, అనిల్, అలాగే వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# క్రీడా అకాడమీ వసతి గృహాలకు దరఖాస్తు చేసుకోవాలి

* ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి



వికారాబాద్ మే 28( సమయం న్యూస్) : రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ( శాట్స్) తెలంగాణ వారి ఆధ్వర్యములోని వివిధ క్రీడా అకాడమి మరియు వసతి గృహాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా ట్రైని అసిస్టెంట్ కలెక్టర్, ఇంచార్జ్ జిల్లా యువజన మరియ క్రీడల అధికారి హర్ష చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. 202526 సంవత్సర ప్రవేశానికి అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్, సైక్లింగ్ , రెజ్లింగ్, హాకీ, హ్యాండ్ బాల్, వాలీబాల్లలో బాలురు మరియు బాలికల ప్రవేశాల కోరకు ఎంపికలను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. వికారాబాద్ జిల్లాలోని అర్హులైన / ఆసక్తి గల బాలురు మరయు బాలికలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ప్రస్తుతం చదువుతున్న స్కూల్ /కాలేజీ బోనఫైడ్ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, క్రీడా ధృవీకరణ పత్రాలు, 10 పాస్ ఫోర్టు సైజ్ ఫోటోలతో ఒరిజినల్ మరియు జిరాక్స్ లతో ఉదయం 7.00 గంటలకు ఎంపిక ప్రదేశాలకు హాజరు కావాలన్నారు. వాలీబాల్ కు సంబంధించి జూన్ 1 సిద్దిపేట జిల్లా వాలీబాల్ అకాడమి, జూన్ 10న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, రాజన్న సిరిసిల్ల మినీ స్టేడియం, వాలీబాల్ అకాడమీలో , జూన్ 12, 13న మహబూబ్ నగర్ మెయిన్ స్టేడియం గ్రౌండ్ లో ఎంపికలు జరుగుతాయని ఆయన తెలిపారు. జూన్ 10, 11న సైక్లింగ్, రెజ్లింగ్ అకాడమీ వెలోడ్రోమ్ , ఓయూ క్యాంపస్, హైదరాబాద్, ప్రాంతీయ క్రీడా వసతి గృహం, హనుమకొండ , జూన్ 10, 11 తేదీల్లో అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్ హ్యాండ్ బాల్ జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ, హన్మకొండ లో ఎంపిక నిర్వహించడం జరుగుతుందన్నారు. జూ న్ 12వ తేదీన హాకీ అకాడమి, వనపర్తి డా. బాలకృష్ణయ్య మిని స్టేడియం, వనపర్తిలో హాకీ ఎంపిక అదేవిధంగా జిల్లా క్రీడా ప్రాదిక సంస్థ, ఖమ్మం లో జూన్ 12న అథ్లెటిక్స్ ఎంపికలు ఆయన పేర్కొన్నారు. 10 నుండి 12 సంవత్సరాల వారికి జిమ్నాస్టిక్ మరియు సిమ్మింగ్ ఎంపిక, 12 నుంచి 16 సంవత్సరాల వారికి అథ్లెటిక్స్, సైక్లింగ్, హ్యాండ్ బాల్, హాకీ, వాలీబాల్, రెజ్లింగ్ లలో ఎంపికలు ఉంటాయని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.



# విలియమూన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 1 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు

సమయం న్యూస్, తాండూరు, మే 28 : తాండూరు లో విలియమూన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 1 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించారు ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. జీఎంకే బిల్డర్స్ అధినేత ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో టాస్ వేసి కొద్దిసేపు బ్యాటింగ్ చేశారు. లీగ్ పోటీలో మహబూబ్నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి జిల్లాల నుండి దాదాపు 40 జట్లు పాల్గొన్నాయి. తాండూర్ ప్రాంతంలో క్రీడల అభివృద్ధి కోసం తాము జాతీయస్థాయి క్రీడాకారులతో పోటీలు నిర్వహించామని అన్నారు మహేందర్ రెడ్డి. డబ్బులు సంపాదించడం కాదు వాటిని సమాజ సేవ కోసం ఉపయోగించిన వారే నిజమైన సేవకులు అని మహేందర్ రెడ్డి అన్నారు. క్రీడాకారులు విజయాన్ని, అపజయాన్ని క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని.. విజయాల కోసం తపించి తమ ప్రాంతంతో పాటు రాష్ట్రం, దేశం పేరు ప్రఖ్యాతలు ప్రపంచానికి చాటాలన్నారు. క్రీడాకారులకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని మహేందర్ రెడ్డి తెలిపారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ




బోధన్ నియోజకవర్గం, ఎడపల్లి మండలం, మే 28, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా, బోధన్ నియోజకవర్గం, ఎడపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజు, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 68 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయబడినాయి. మండలంలోని పలు గ్రామాలకు చెందిన నూతన వధూవరుల కుటుంబాలు ఈ సహాయాన్ని పొందాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ అవినీతిపరమైన పాలన వల్ల రాష్ట్రం ఆర్థికంగా నష్టపోయిందని, అయినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజీపడకుండా ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలనిది ప్రజల బాధ్యత అని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పల్లెల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగవుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరుస్తూ విశ్వాసాన్ని పెంపొందించాలి అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.




# మాన్ సూన్ యాక్షన్ ప్లాన్ అమలు పక్కాగా అమలు చేయాలి

: నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

* బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి అధికారులతో సమీక్ష....
* ఏ ఈ ల వారిగా మాన్ సూన్ బృందాలతో సిద్ధం గా ఉండాలి.....

వరంగల్ కార్పొరేషన్ మే28( సమయం న్యూస్) : మాన్ సూన్ యాక్షన్ ప్లాన్ అమలు పక్కాగా అమలు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. బుధవారం సాయంత్రం బల్దియాలోని మేయర్ చాంబర్ లో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖాడేతో కలిసి గ్రేటర్ వరంగల్ లో రూపొందించిన మాన్ సూన్ యాక్షన్ ప్లాన్ అమలుపై సమీక్షించి సమర్ధ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాకాల రుతుపవనాలు 2 వారాలు ముందుగా వచ్చిన నేపథ్యంలో అప్రమత్తత అవసరం అని ఇందుకోసం ఏఈ ల వారిగా మాన్ సూన్ బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రతి ఏ ఈ కి ఐదుగురు సిబ్బంది తో పాటు.నీరు నిలిచే ప్రాంతాల్లో ఎప్పటికపుడు నీటిని తొలగించడానికి ఆయిల్ తో నడిచే ఇంజన్ లను.అందుబాటు లో ఉంచాలని అంతే కాకుండా ప్రధాన కార్యాలయం లో 24× 7 అందుబాటు లో ఉండే విధం గా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి ఎప్పటికపుడు ఇంజనీరింగ్ శానిటేషన్, టౌన్ ప్లానింగ్, డి ఆర్ ఎఫ్ విభాగాలు సమన్వయం చేసుకుంటూ కంట్రోల్ రూమ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తూ డి ఈ స్థాయి అధికారి మొత్తం



ప్రక్రియను పర్యవేక్షించేలా చూడాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యం లో అధికారులు నిరంతరం అప్రమత్తం గా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. పూడిక తీత అనంతరం వచ్చిన వ్యర్థాలను నాలా ల పక్కన ఉంచకుండా వెంటనే తొలగించాలని నగరం లో ఉన్న గుంతలను పూడ్చడానికి ఏ ఈ లు బాధ్యతగా తీసుకొని పూర్తి చేయాలని, శిధిలావస్థలో ఉన్న నిర్మాణాలను గుర్తించి అందులో నివసిస్తున్న వారిని వెంటనే ఖాళీ చేయించాలని, అపార్ట్మెంట్ లు సెల్లార్ లలో వరద నీరు నిల్వ ఉండకుండా, విద్యుత్ సర్క్యూట్ లేకుండా జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నిర్మూలనకు ఫ్యాగింగ్ తో పాటు బావుల్లో క్లోరినేషన్ చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని, నాలాల కూడికతీతను వేగవంతం చేయడానికి అవసరం మేరకు వాహనాలను సమకూర్చుకోవాలని, భారీ వర్షాలు.కురిసే క్రమం లో వరదనీరు ఇళ్లలోకి చేరితే గతంలో మాదిరిగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సిద్ధం గా ఉండాలని, మేయర్ అధికారులకు సూచించారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు....

* రైతులు గుర్తింపు పొందిన డీలర్ల నుండి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలి....
* కల్తీ విత్తనాలు అరికట్టెందుకు టాస్క్ పోర్స్ ఏర్పాటు.......
* జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట మే28( సమయం న్యూస్) : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.బుధవారం అర్వపల్లి మండల కేంద్రంలో గల మన గ్రోమోర్ సెంటర్ , సూర్యాపేట మార్కెట్ లో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మిక జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అరికట్టి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు రైతులకు అందించాలని వ్యవసాయ అధికారులకి సూచించారు.,రైతులకు ఖరీఫ్ సీజన్ కి సరిపడే కాంప్లెక్స్ ఎరువులు, యూరియా, యన్ పి కే లాంటి ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణచేసిన ప్రభుత్వ సలహా దారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి.

బాన్సువాడ మే 28(సమయం న్యూస్) : బాన్సువాడ రూరల్ మండలం కోనాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం ఆవిష్కరించిన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు తదుపరి గ్రామంలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రతినిధులు,నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు





# కడపలో అట్టహాసంగా
# మహానాడు.. రెండో రోజు చిత్రాలు



కడపలో మహానాడు రెండోరోజు అట్టహాసంగా జరుగుతోంది. రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. సీఎం చంద్రబాబు తొలిత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు. ఆ చిత్రాలు.

















# బాసర ఆర్జీయూకేటీలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వచ్చేసింది

తెలంగాణలోని రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో 2025 26 విద్యా సంవత్సరానికి ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. వర్సిటీ ఉపకులపతి గోవర్దన్ ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. మే 31 నుంచి జూన్ 21వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. జులై 4న ప్రొవిజినల్ ఎంపిక జాబితాను ప్రకటించి.. జులై 7న తొలి దశ కౌన్సెలింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్జీయూకేటీలో ప్రవేశాలకు సంబంధించిన అప్‌డేట్స్‌ను తమ అధికారిక వెబ్‌సైట్ https://www.rgukt.ac.in/ ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన గ్రామీణ పేద విద్యార్థులు ఆర్జీయూకేటీ బాసర (1500 సీట్లు), మహబూబ్‌నగర్ (180 సీట్లు) సెంటర్లలో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామీణ పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా ఆర్జీయూకేటీలను 2008లో ప్రారంభించినట్లు వీసీ గోవర్దన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొఫెసర్ మురళీ దర్శన్, కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్, కో కన్వీనర్ డాక్టర్ దేవరాజు, అసోసియేట్ డీన్ డాక్టర్ విఠల్, మంతపురి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




* ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో రెగ్యులర్ విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అనుసరించి రెసిడెన్షియల్ ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు సీట్లను భర్తీ చేస్తారు. ఆర్జీయూకేటీ గవర్నింగ్ కౌన్సిల్ ఆమోదించిన ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో విద్యార్థులకు ఒక్కో సబ్జెక్టుకు 4 మార్కుల చొప్పున కలుపుతారు.
* ఒకవేళ ఇద్దరు విద్యార్థుల స్కోర్ సమానంగా ఉంటే ఏడు అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. తొలుత గణితంలో, తర్వాత సైన్స్, ఆంగ్లం, సాంఘికశాస్త్రం, ఫస్ట్ లాంగ్వేజ్‌లో సాధించిన గ్రేడ్‌ను పరిశీలించి సీట్లు కేటాయిస్తారు. అవీ సమానంగా ఉంటే పుట్టిన తేదీ ఆధారంగా ఎక్కువ వయసున్న వారికి ప్రాధాన్యం ఇస్తారు. అది కూడా సమానంగా ఉంటే హాల్‌టికెట్ ర్యాండమ్ నంబరు విధానాన్ని పరిగణనలోకి తీసుకుంటారు.

**దరఖాస్తు ఎలా?**

* స్టెప్ 1: తొలుత ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్ నింపాలి. ఆ తర్వాత అన్ని వివరాలతో దరఖాస్తు సబ్‌మిట్ చేశాక అప్లికేషన్ ఐడీ వస్తుంది.
* స్టెప్ 2: దరఖాస్తు ఫీజు చెల్లించాలి.
* స్టెప్ 3: అప్లికేషన్‌ను ప్రింట్ తీసుకోవాలి.
* స్టెప్ 4: పీహెచ్/సీఏపీ/ఎన్‌సీసీ/స్పోర్ట్స్ కోటా అభ్యర్థులైతే తమ ఆన్‌లైన్ దరఖాస్తు ఫారంను పోస్టు ద్వారా పంపించాల్సి ఉంటుంది.
* దరఖాస్తు రుసుం: ఓసీ/బీసీ అభ్యర్థులకు రూ.500; ఎస్సీ/ఎస్టీలకు రూ.450; ఇతర రాష్ట్రాల అభ్యర్థులకైతే రూ.1500
* భర్తీకాని గ్లోబల్ కేటగిరీ సీట్ల కోసం తెలంగాణ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే రూ.1500 చొప్పున దరఖాస్తు రుసుం చెల్లించాలి.
* ఎన్నారై/ఇంటర్నేషనల్ అభ్యర్థులైతే 100 డాలర్లు చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.
* దరఖాస్తు రుసుం టీఎస్ ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్లలో చెల్లించాలి. ఒకటికంటే ఎక్కువ దరఖాస్తులు ఎవరైనా చేస్తే.. లేటెస్ట్‌గా చేసిన వాటినే పరిగణిస్తారు.
* దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికెట్లను జూన్ 25లోగా స్పీడ్‌పోస్టు/రిజిస్టర్ పోస్టు ద్వారా (ది కన్వీనర్, యూజీ అడ్మిషన్స్ 202526, ఆర్జీయూకేటీ బాసర, నిర్మల్ జిల్లా, తెలంగాణ 504107) పంపాలి.

## జీడిమెట్లలో మావోయిస్టుల పేరుతో లేఖ.. నిందితుల అరెస్ట్

షాపూర్‌నగర్: జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్టుల లేఖ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 21న మావోయిస్టుల పేరుతో నిందితులు లేఖ రాశారు. వారిని కూన రాఘవేందర్‌గౌడ్ ఇంట్లో అద్దెకు ఉంటున్న రాజు, అతడి స్నేహితుడిగా గుర్తించారు. నిందితుల వద్ద నాటుబాంబులు, 3 సెల్‌ఫోన్లు, 2 బెదిరింపు లేఖలను స్వాధీనం చేసుకున్నారు. నాటుబాంబులను వారు విజయనగరంలో కొనుగోలు చేసినట్లు తెలిసింది.




**అసలేం జరిగిందంటే..**

మేడ్చల్ జిల్లాలోని షాపూర్‌నగర్‌లో మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ కలకలం సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడి కుటుంబాన్ని లేఖలో లక్ష్యంగా చేసుకున్నారు. రూ.50 లక్షలు ఇవ్వకపోతే కూన రవీందర్‌గౌడ్ కుమారుడు కూన రాఘవేందర్ గౌడ్‌ను చంపుతామని అందులో పేర్కొన్నారు. రెండు ఇళ్లను బాంబులతో పేల్చేస్తామని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ముందు వస్తువులు ధ్వంసం చేసి అక్కడ లేఖను ఉంచారు. కారుపై ఎరుపు రంగు టవల్‌లో లేఖ పెట్టి వెళ్లిపోయారు. ఘటన ఈ నెల 21న జరిగినట్లు రాఘవేందర్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల్లో ఓ వ్యక్తి మాస్క్ ధరించి వచ్చినట్లు గుర్తించారు. తాజాగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.

## ఉద్యోగాల భర్తీని అడ్డుకుంటున్న వారిని ప్రజలు నిలదీయాలి

**: సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన గురుకుల అవార్డుల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ''చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. కోఠిలోని మహిళా కళాశాలకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నాం. కార్పొరేట్ విద్యాసంస్థలతో పోటీ పడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ఒక



విద్యార్థి చదువు, ఆరోగ్యం బాగుండాలంటే పరిసరాలు, మౌలిక వసతులు కూడా బాగుండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీల పిల్లలకు చదువులు వద్దు.. కులవృత్తులు మాత్రమే చేసుకోవాలని గత పాలకులు భావించారు. దళితులు, బీసీలు.. గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ ఉండాలన్నట్టుగా మాజీ సీఎం వ్యవహరించారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. ఉద్యోగాల భర్తీ త్వరగా జరగకుండా కొందరు కుట్రలు చేస్తున్నారు. అడ్డుకుంటున్న వారిని ప్రజలు నిలదీయాలి. నోటికాడికి వచ్చిన ముద్ద లాక్కున్నట్టుగా కేసులు వేస్తున్నారు. ఆర్నెల్లు కూడా విరామం లేకుండా వాళ్ల ఉద్యోగాలు భర్తీ చేసుకుంటున్నారు. విద్యార్థులకు మాత్రం సంవత్సరాల తరబడి ఉద్యోగాలు దక్కకుండా చేస్తున్నారు'' అని సీఎం విమర్శించారు.

## బస్తర్‌లో భారీగా తగ్గిన నక్సల్స్ : కేంద్ర ప్రభుత్వం

కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లాలో నక్సల్ ప్రభావం భారీగా తగ్గినట్టు పేర్కొంది. దేశంలో నక్సల్ కార్యకలాపాలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన పెద్ద విజయంగా ఇది పరిగణించబడుతోంది. గత 18 నెలల్లో.. నక్సలిజం నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర భద్రతా దళాలు కలిసి ఆపరేషన్ కగార్ ను చేపట్టాయి. మావోయిస్టులను ఏరిపారేయడమే లక్ష్యంగా సాగిన ఈ ఆపరేషన్లో భారీగా నక్సల్స్ హతం అయ్యారు. వందల సంఖ్యలో నక్సల్స్ పోలీసుల ముందు లొంగిపోయారు. ఈ సందర్భంగా బస్తర్ ఐజీ పి. సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. సీపీఐ మావోయిస్ట్ సంస్థపై భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్ల ఫలితంగా బస్తర్‌తో పాటు భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో నక్సల్ కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయని



చెప్పారు. బస్తర్ డివిజన్‌లోని నాలుగు జిల్లాలు బీజాపూర్, సుక్మా, నారాయణపూర్, కాంకెర్లు వామపక్ష తీవ్రవాదం చాలా ఎక్కువగా ఉన్న జిల్లాలుగా గుర్తించామని అన్నారు. అలాగే, బస్తర్, ధమతారి, రాజ్‌నంద్‌గావ్‌తో సహా ఛత్తీస్‌గఢ్‌లోని ఆరు జిల్లాల్లో నక్సల్ కార్యకలాపాలు మళ్లీ పెరగకుండా ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నామని ఐజీ తెలిపారు. దేశవ్యాప్తంగా, కేవలం 18 జిల్లాలు మాత్రమే నక్సల్ ప్రభావిత జిల్లాలుగా ఉన్నాయని. 28 జిల్లాలు "మాక్సిమమ్ ట్రస్ట్ డిస్ట్రిక్ట్స్" జాబితాలో ఉన్నాయని ప్రకటించారు. "మాక్సిమమ్ ట్రస్ట్ డిస్ట్రిక్ట్" అంటే ఆ జిల్లాలో నక్సల్ కార్యకలాపాలు చాలా వరకు తగ్గాయని అర్థం.

## అనుకున్న సమయానికే రైతుభరోసా నిధులు జమ చేస్తాం : మంత్రి తుమ్మల



హైదరాబాద్: రైతులకు మంచి రోజులు వస్తున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చిన్న రాష్ట్రం, కొత్త రాష్ట్రమైన తెలంగాణ ఆర్థిక సమస్యల్లో చిక్కుకుందని చెప్పారు. వాటిని అధిగమించి సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేశారన్నారు. గతేడాది మొదటి పంట కాలంలోనే రైతుల ఖాతాల్లో రూ.33 వేల కోట్లు వేశారన్నారు. దేశంలోనే అత్యధిక ధాన్యం సేకరించిన రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. అనుకున్న సమయానికే రైతుభరోసా నిధులు వేస్తామని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే నల్గొండ జిల్లాలో పామాయిల్ పరిశ్రమ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు జూన్ 2న మంజూరీ పత్రాలు

**: డిప్యూటీ సీఎం భట్టి**

నిజామాబాద్ : యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేటగిరీలను కలుపుకుని రాజీవ్ యువ వికాసం పథకానికి 1623764 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంపిక చేసిన లబ్దిదారులకు జూన్ 02 వ తేదీ నుండి మంజూరీ పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. జూన్ మాసంలో రూ. 50 వేలు, రూ. లక్ష లోపు సబ్సిడీ రుణ కేటగిరీలలోని సుమారు 85 వేల




మంది లబ్దిదారులకు మొదటగా మంజూరీలు తెలుపడం జరుగుతుందని అన్నారు. అన్ని జిల్లాలలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంజూరీ పత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూచించారు. మంజూరీలు తెలుపబడిన లబ్దిదారులకు జూన్ 10 నుండి 15వ తేదీ వరకు యూనిట్ల స్థాపన, నిర్వహణ, మార్కెటింగ్, తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. జూన్ 16 నుండి 20 వ తేదీ వరకు సబ్సిడీ మొత్తాలను విడుదల చేస్తారని, 21 నుండి 30 వ తేదీ వరకు యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.

## బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం..

విశాఖపట్నం: బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడిందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలో పూర్తిగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. ఇది ఉత్తర దిశగా కదులుతూ రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. దీని ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో ఉత్తర కోస్తాలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.



**తెలంగాణలో..**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈ నెల 26న మహబూబ్‌నగర్‌లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ఇవి ఆదిలాబాద్ వరకు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## ఇంగ్లాండ్ టూర్ మా అందరికీ పరీక్ష..

# అతిపెద్ద సవాల్ అదే: శార్దూల్ ఠాకూర్

టీమ్ఇండియా త్వరలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. జూన్ 20 నుంచి ఆతిథ్య జట్టుతో ఐదు టెస్టుల సిరీస్‌లో తలపడనుంది. స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా భారత జట్టు బరిలోకి దిగుతోంది. ఇటీవల వీరిద్దరూ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అనంతరం శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా, రిషభ్ పంత్‌ను వైస్ కెప్టెన్‌గా నియమిస్తూ ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు సెలక్టర్లు జట్టును ఎంపిక చేశారు. ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ చాలా కాలం తర్వాత జట్టులోకి వచ్చాడు. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ టూర్ గురించి శార్దూల్ ఠాకూర్ మాట్లాడుతూ రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్‌పై స్పందించాడు. ఈ



ఫార్మాట్‌లో మునుపటిలా జట్టుకు సహకారం అందించలేమని భావించి వారు రిటైర్మెంట్ తీసుకొని ఉండొచ్చని అభిప్రాయపడ్డాడు. ''కోహ్లీ, రోహిత్ ఆటలో అత్యంత సీనియర్ వ్యక్తులు. అయితే, టెస్టులకు వీడ్కోలు పలకడం అనేది వారి వ్యక్తిగతమైన నిర్ణయం. మునుపటిలా టెస్టుల్లో ఆడలేమని భావించి వారు రిటైర్మెంట్ ప్రకటించి ఉండొచ్చు. చుట్టూ సీనియర్ ఆటగాళ్లు ఉన్నప్పుడు చాలా రక్షణ ఉంటుంది. జట్టులో సీనియర్, జూనియర్ ఆటగాళ్ల మేళవింపు ఉండటం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. ప్రస్తుతం జట్టులో ఉన్న వాళ్లలో రవీంద్ర జడేజా అత్యంత అనుభవజ్ఞుడు. ఈ పర్యటన కొత్తగా నాయకత్వ బాధ్యతలు అందుకున్న వారితో పాటు అందరికీ పరీక్షగా నిలవనుంది. ఇది సరికొత్త సవాలు. కానీ, మాకు ప్రతిభావంతులైన ఆటగాళ్లున్నారు. యంగ్ ప్లేయర్స్ తమదైన ముద్ర వేయడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి.

## దినేశ్ కార్తిక్ మాటలు నాలో స్ఫూర్తిని నింపాయి: జితేశ్ శర్మ

ఐపీఎల్ 2025లో భాగంగా మంగళవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ జట్టు 20 ఓవర్లకు మూడు వికెట్లు నష్టపోయి 227 పరుగులు చేసింది. తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన బెంగళూరు 18.4 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 230 రన్స్ చేసింది. లఖ్‌నవూ మీద ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో 33 బంతుల్లోనే 85 పరుగులు చేసి ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషించిన జితేశ్ శర్మ 'ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్'గా నిలిచాడు. తాను బ్యాటింగ్‌కు వెళ్లడానికి ముందు తమ మెంటార్ దినేశ్ కార్తిక్ చెప్పిన మాటలే స్ఫూర్తిని నింపాయని జితేశ్ అన్నాడు. కొండంత లక్ష్యాన్ని ఛేదిచే క్రమంలో ఆర్సీబీ 123 పరుగుల వద్ద 4 వికెట్లు కోల్పోయింది. ఛేజ్ మాస్టర్‌గా పేరున్న విరాట్ కోహ్లీ 12వ ఓవర్లో తన వికెట్ కోల్పోయాడు. అప్పుడు క్రీజులోకి జితేశ్ వచ్చాడు. అక్కడి నుంచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. 257.58 స్ట్రైక్‌రేట్‌తో 85 పరుగులు చేశాడు. మయాంక్ అగర్వాల్‌తో కలిసి 107 రన్స్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. తన బ్యాటింగ్ ప్రదర్శనపై మ్యాచ్ అనంతరం జితేశ్ ఆనందం వ్యక్తం చేశాడు. 'నా సంతోషాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నా. ఇలా ఆడానన్న విషయాన్ని ఇంకా నమ్మలేకపోతున్నా. విరాట్ కోహ్లీ అవుట్ అయిన తర్వాత బ్యాటింగ్‌కు వెళ్లాను.

# సినిమా



శృతిహాసన్

డార్లింగ్ హీరో ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో వస్తున్న సినిమా స్పిరిట్. ఈ చిత్రం షూటింగ్ ఇంకా ప్రారంభం కాలేదు. ఈ మూవీలో ముందుగా దీపికా పదుకొణేని హీరోయిన్‌గా అనుకొన్నారు. స్టోరీ చెప్పగా ఆమె అనేక కండీషన్స్ పెట్టింది. దీనికి తోడు రూ. 20 కోట్ల రెమ్యూనరేషన్ డిమాండ్ చేసిందనే వార్త నెట్టింట షికార్లు కొట్టింది. ఆ తర్వాత ఆమె స్థానంలో 'త్రిప్తి డిమ్రి' అని అఫీషియల్‌గా ప్రకటించాడు సందీప్ రెడ్డి వంగా. ప్రభాస్ మూవీలో అవకాశం ఇవ్వడంతో అమ్మడు ఆనందానికి అవధుల్లేవ్. దీపికా పదుకొనేని ఈ సినిమా నుండి తొలగించడానికి ఆమె రూ.20 కోట్ల పైగా రెమ్యునరేషన్ డిమాండ్ చేయడమే అని తెలుస్తోంది. ఆమె ఇటీవలే తల్లి అయినందున షూటింగ్ సమయాన్ని తగ్గించాలని కోరడం సందీప్‌కి నచ్చలేదనే టాక్ వచ్చింది. ఇలా చాలా వార్తలు వైరల్ అయినప్పటికీ చివరకు ఆమె స్థానంలో త్రిప్తి వచ్చి చేరింది. అయితే ఈ సినిమాకి త్రిప్తికి గాను ఏకంగా రూ. 4 కోట్ల రూపాయలు రెమ్యునరేషన్ ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.

## రెమ్యూనరేషన్ @4 కోట్లు!

## రొమాంటిక్ కిక్కు

### 'తార తార నా కళ్లు' సాంగ్ రిలీజ్





పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా రూపొందుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీర మల్లు'. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. ఇక ఈ అవైటెడ్ సినిమా జూన్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. మరోవైపు మూవీ రిలీజ్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ఇప్పటికే ప్రమోషన్ స్పీడ్ పెంచారు. ఒక్కొక్క సాంగ్ ని రిలీజ్ చేస్తూ మంచి హైప్‌ని క్రియేట్‌చేశారు. లేటెస్ట్ గా సినిమా నుంచి నాలుగో సాంగ్ విడుదల చేసింది చిత్ర బృందం. 'తార తార నా కళ్లు.. వెన్నెల పూస నా ఒళ్లు' అంటూ సాగే పాట ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా నిధి తన అందాలతో అదరగొట్టేసింది. చాలాకాలం తర్వాత పవన్ పై ఒక రొమాంటిక్/డ్యూయెట్ సాంగ్ మిస్ అవుతున్నవారికి ఇది ట్రీట్ ఇచ్చేలా ఉంది. ఇందులో సాంగ్ మూడ్ కి తగ్గట్టుగా సెట్ చేసిన సెట్టింగులు.. విజువల్స్ సర్ప్రైజ్ క్యామియోలు కూడా కనిపించడం విశేషం. ఎంఎం కీరవాణి మంచి ట్యూన్ ని అందించగా.. శ్రీహర్ష ఈమని ఇచ్చిన సాహిత్యం కూడా బాగుంది. ఇక ఈ సాంగ్ ను లిప్సిక, ఆదిత్య ఆలపించారు.




## అలాంటి సినిమాలు నేను చేసుంటే

# రిటైర్ అయ్యేవాడిని

**: దర్శకుడు సుకుమార్**

హైదరాబాద్: స్క్రీన్‌ప్లే విషయంలో ఉపేంద్ర సినిమాలను తాను ఫాలో అయ్యేవాడినని ప్రముఖ దర్శకుడు సుకుమార్ అన్నారు. బుధవారం నిర్వహించిన 'సీతా పయనం' టీజర్ లాంచ్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు. నటుడు అర్జున్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. నిరంజన్, అర్జున్ కుమార్తె ఐశ్వర్య హీరో హీరోయిన్లు. అర్జున్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సుకుమార్ మాట్లాడుతూ.. ''అర్జున్, ఉపేంద్ర.. నటులే కాదు దర్శకులు. అందుకే వారి ముందు మాట్లాడాలంటే కాస్త టెన్షన్‌గా ఉంది. అర్జున్ నటించిన 'హనుమాన్ జంక్షన్'కు నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశా. ఆ సమయంలో ఆయన్ను దూరం నుంచి చూసేవాడిని. ఆయన అప్పటికీ ఇప్పటికీ ఒకేలా ఉన్నారు. ఎవరైనా ఆయనకు ఆకర్షితులవుతారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అర్జున్ వెనకడుగు వేయలేదు. 'జైహింద్' సినిమాతో దర్శకుడిగా, నటుడిగా తనను తాను నిరూపించుకున్నారు. తన కుమార్తె కోసం 'సీతా పయనం' చేస్తున్నారు. ఈ సినిమా ప్రయాణాన్నే ఓ సినిమాగా తెరకెక్కించొచ్చు'' నేను చోరీ చేశా.. ఉపేంద్ర గురించి మాట్లాడుతూ.. ''ఏ', 'ఓం', 'ఉపేంద్ర'.. లాంటి సినిమాలు తెరకెక్కించిన ఏ దర్శకుడైనా రిటైర్ అయిపోవచ్చు. ఒకవేళ అలాంటి చిత్రాలు నేను చేసుంటే రిటైర్ అయిపోదేవాడిని. నా సినిమాల స్క్రీన్‌ప్లేకు స్ఫూర్తి ఉపేంద్ర తెరకెక్కించిన ఈ మూడు చిత్రాలే. ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేయడం ఆయనకు అలవాటు. దాన్ని నేను చోరీ చేశా'' అని నవ్వుతూ చెప్పారు.

**శ్రష్టికి క్రెడిట్ ఇవ్వలేకపోయా..**

''సంగీత దర్శకుడు కాకముందు అనూప్ రూబెన్స్.. కీ బోర్డ్ ప్లేయర్‌గా బాగా ఫేమస్. ఆయనకు నేను అభిమానిని. ఆయన స్వరపరిచిన 'సీతా పయనం'లోని పాటలు బాగున్నాయి. 'ఏ ఊరికి వెళతావే పిల్లా' సాంగ్ వినగానే మా చంద్రబోస్ రాసి ఉంటారని ఫిక్స్ అయిపోయా. చాలా రోజుల తర్వాత ఈ వేడుక ద్వారా మేం కలుసుకున్నందుకు ఆనందంగా ఉంది. ఆ పాటకు శ్రష్టి కొరియోగ్రఫీ బాగుంది. 'పుష్ప 2'లోని సూసేకి పాటకు 80 శాతం మూమెంట్స్ తనే కంపోజ్ చేసింది. ఆ క్రెడిట్‌ను ఆమెకు ఇప్పటి వరకూ ఇవ్వలేకపోయా. ఐశ్వర్య, నిరంజన్ నటన బాగుంది. బిత్తిరి సత్తి ఫన్నీ వీడియోలు చూస్తుంటా. మాటలతో ఆకట్టుకుంటాడు'' అని సుకుమార్ కొనియాడారు.



## మిరాయ్ టీజర్ రిలీజ్



'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా లెవల్ లో క్రేజీ తెచ్చుకున్న తేజా సజ్జా నటిస్తున్న 'మిరాయ్' సినిమా టీజర్ విడుదలైంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ మూవీని నిర్మించింది. సెప్టెంబరు 5న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఇప్పుడు టీజర్ వచ్చింది. 2 నిమిషాల 23 సెకన్ల టీజర్ ఇది. దాదాపు ట్రైలర్‌లానే అనిపించింది. కంటెంట్ కూడా కావల్సినంత ఉంది. ఇదో సూపర్ హీరో కథ. 'మిరాయ్' అంటే ఓ ఆయుధం. ఆ ఆయుధం హీరో చేతికి ఎలా వచ్చింది? వచ్చాక ఏం చేశాడన్నదే 'మిరాయ్' స్టోరీ. టీజర్ విజువల్ ఫీస్ట్ లా ఉంది. వీఎఫ్ఎక్స్ షాట్లు అదిరిపోయాయి. ' జరగబోయేది మారణ హోమం. శిథిలం కాబోతోంది అశోకుడి ఆశయం. కలియుగంలో పుట్టిన ఏ శక్తీ దీన్ని ఆపలేదు" అనే డైలాగ్‌తో టీజర్ మొదలైంది. ఈ డైలాగ్ లోనే ఈ కథేమిటో స్పష్టంగా చెప్పే ప్రయత్నం చేశారు. ఈ మూవీలో మంచు మనోజ్ విలన్‌గా కనిపించబోతున్నాడు.

## ఓటీటీలోకి టూరిస్ట్ ఫ్యామిలీ



కోలీవుడ్ సెన్సేషనల్ సినిమా టూరిస్ట్ ఫ్యామిలీ ఓటీటీలోనూ స్ట్రీమింగ్ కానుంది. శశికుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో నటించగా.. యోగి బాబు, మిథున్ జై శంకర్, కమలేశ్ జగన్ తదితరులు ఈ సినిమాలో నటించారు. అభిషాన్ జీవింత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, మే 1న ఎలాంటి అంచనాలు లేకుండా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌గా నిలిచింది. రజినీకాంత్, రాజమౌళి, సూర్య, నాని వంటి వారు కూడా ఈ మూవీపై ప్రశంసలు కురిపించారు. ఇప్పటికే రూ.75 కోట్లకు పైగానే కలెక్షన్‌లు రాబట్టగా.. మొదటి సినిమాతోనే డైరెక్టర్ అభిషాన్ ఈ రేంజ్ విక్టరీ సాధించడం అంటే చిన్న విషయం కాదు. అయితే తాజాగా ఈ మూవీ జియో హాట్ స్టార్ ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. జూన్ 2 నుంచి సినిమా అందుబాటులోకి రానుంది.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.